ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -320 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం10 అక్టోబర్ 2025

# రైతు సేవా కేంద్రాలను బలోపేతం చేయాలి...!


## వ్యవసయారంగంపై సమిక్షలో సిఎం చంద్రబాబు

**రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి**

**సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి**

**క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి**





అమరావతి, **అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి** రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు రైతులకు వివరించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో మార్పులు సమర్థవంతంగా అమలు కావాలంటే అక్కడి సిబ్బందికి పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. భూసారం పెంపు కోసం ఉపయోగించే పోషకాలలో ఉన్న లోపాలను మిగతా 2లో...

# మరోసారి డీఎస్సీ

## నవంబర్‌లో టెట్, జనవరిలో నోటిఫికేషన్, మార్చిలో పరీక్ష!

**ప్రతీ ఏటా డీఎస్సీ నిర్వహణ హామీకి కట్టుబడి ఉన్నామన్న మంత్రి లోకేశ్**

**రాష్ట్రంలో 11 కొత్త జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కార్యాచరణ**

**ఉత్తమ ఉపాధ్యాయులను అధ్యయనం కోసం సింగపూర్ పంపాలని నిర్ణయం**

**అమరావతిలో రూ.100 కోట్లతో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణం**

**మధ్యాహ్న భోజనంలో 'కడప స్మార్ట్ కిచెన్' మోడల్ రాష్ట్రవ్యాప్తంగా అమలు**



అమరావతి **అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రతీ ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని స్పష్టం చేసింది. ఇందులో భాగంగా, ఈ ఏడాది నవంబర్ చివరి వారంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించి, 2026 జనవరిలో డీఎస్సీ, స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మార్చిలో పరీక్షలు పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి కొత్త ఉపాధ్యాయులు మిగతా 2లో...

# పేదలకు వైద్యం అందకుండా కుట్రలు

**ప్రైవేట్‌కు మెడికల్ కాలేజీల అప్పగింత**

**తమ హయాంలో పేదల కోసం 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు**

**నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ నిర్మాణాల పరిశీలన**

**కూటమి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు**





# మత్స్యకారుల సమస్యలకు వందరోజులలో యాక్షన్ ప్లాన్

**ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తాం**

**రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్**

**సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై 14న సమావేశం**

**వ్యర్థాలు కలిసే చోటు పరిశీలించి నిర్ణయం తీసుకుందాం**

**సమస్యలు పరిష్కరించకుండా దాటవేసే మనిషిని కాదు**

**అలాంటి పరిస్థితి వస్తే రాజకీయాలు మానేసి వెళతా**

**ఉప్పాడ మత్స్యకారులకు పవన్ కళ్యాణ్ హామీ**



కాకినాడ **అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి** ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట ఇచ్చారు. ఇప్పటికే ఉప్పాడ- కొణపాక మధ్య తీర రక్షణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉప్పాడలో నిర్వహించిన మత్స్యకారుల బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈ నెల 14న సమావేశం ఉందని గుర్తు చేశారు. మిగతా 2లో...

# రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

**వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు**

**వ్యవసాయశాఖ డైరెక్టర్‌గామనజీర్ జిలానీ**

**ఏపీపీఎస్‌సీ సెక్రటరీగా పి.రవి శుభాష్**




2లో.


# బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే

## స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్ -నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు

**కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం**

**రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు**

**నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి**



హైదరాబాద్,, **అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. మిగతా 2లో...

# ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా నిలిపివేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

**బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతోనే ఈ నిర్ణయం**

ఎన్నికల కోడ్‌తో సహా అన్ని కార్యక్రమాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటన

తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఎన్నికల ప్రక్రియ నిలిచిపోనున్న వైనం




2లో.

# పేదలకు వైద్యం అందకుండా కుట్రలు

**ప్రైవేట్‌కు మెడికల్ కాలేజీల అప్పగింత**

**తమ హయాంలో పేదల కోసం 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు**

**నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ నిర్మాణాల పరిశీలన**

**కూటమి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు**



అనకాపల్లి, **అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి ):** పేదలకు వైద్యవిద్యను దూరం చేసే కుట్రలు ప్రభుత్వం చేస్తోందని మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ ఆరోపించారు. తన హయాంలో 17 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తే వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారని దుయ్యబట్టారు. పేదల కోసం మేం ఆలోచన చేస్తే పెద్దల కోసం చంద్రబాబు ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. దీంతో పేదలు వైద్యానికి దూరం అవుతారని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై జగన్ ఘాటుగా వ్యాఖ్యానించారు. గురువారం నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించిన ఆయన, ప్రభుత్వం చేపడుతున్న ప్రైవేటీకరణను కుట్రగా వర్ణించారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంగా మార్చడం ద్వారా వారిని అన్యాయానికి లోనుచేస్తారని జగన్ ఆరోపించారు. తమ పాలనలో ప్రతి జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయబడిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడం వల్ల పేదవారికి వైద్యం అందించడం అసాధ్యమవుతుందని, అందుకే ప్రభుత్వ వైద్య కళాశాలలు అందుబాటులోకి తెచ్చినట్లని పేర్కొన్నారు. నర్సీపట్నంలో 52 ఎకరాల్లో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టడం, కోవిడ్ సంక్షోభంలో రూ.500 కోట్లు ఖర్చు చేసి, ఈ మెడికల్ కాలేజీ పూర్తయిన తర్వాత 600 బెడ్లతో పేదలకు ఉచిత వైద్యం అందించనున్నట్టు జగన్ అన్నారు. అయితే, ప్రైవేట్ పరంగా మార్చడం వల్ల పేదవారికి వైద్యం ఎలా అందుతుందన్న ప్రశ్నను జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలలో ఏడు కాలేజీలు పూర్తయ్యాయని.. అందులో 5 కాలేజీలలో 2023-24 సీట్లతో క్లాసులు ప్రారంభమయ్యాయని ఆయన అన్నారు. విజయనగరం, పాడేరు మెడికల్ కాలేజీల క్లాసులు కూడా మొదలైనట్లు జగన్ పేర్కొన్నారు. ఐతే అమరావతిలో లక్ష ఎకరాల భూమి, రోడ్లు, డ్రైనేజ్, కరెంట్, నీళ్లు కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నా, మెడికల్ కాలేజీలకు 5,000 కోట్లు ఖర్చు చేయలేదని, వాటిని ప్రైవేట్ పరంగా మార్చడం పేదవారికి అన్యాయం చేస్తున్నదని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ ఆధునిక మెడికల్ కాలేజీలు పేదలకు ఉచిత వైద్యం, మెడిసిన్ చదవడానికి అవకాశాలు అందించే దేవాలయాలు, వాటిని ప్రైవేట్ పరంగా మారుస్తూ రాజకీయ లాభాల కోసం వినియోగించడం తట్టుకోలేమని ఆయన అన్నారు. జగన్ వెంట బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, విడుదల రజని తదితరులు ఉన్నారు.

## మత్స్యకారుల సమస్యలకు

# వందరోజులలో యాక్షన్ ప్లాన్

(మొదటి పేజి తరువాయి)

ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది. ఉప్పాడ-కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విడతల్లో పరిశీలిస్తాం. మత్స్యకారులు ఎక్కడికి చెబితే అక్కడికి మూడ్రోజుల్లో వస్తాను. వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్తాను. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతాను. 100 రోజుల సమయం ఇస్తే.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొందిస్తాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడ




మత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. పరిశ్రమలకు వ్యతిరేకం కాదని మత్స్యకారులు చెబుతున్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్యసంపద తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. వ్యర్థాలను శుద్ధి చేయకుండా వదలడం వల్ల మత్స్యసంపద దెబ్బతింటుందని చెబుతున్నారు. ఈ సమస్యను మనమంతా కలసి పరిష్కరించుకుందామని హామీ ఇచ్చారు.




# బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరపు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరపున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

## నేడు ఎపి కేబినేట్ భేటీ

### పలు కీలక నిర్ణయాలు తీసుకనే అవకాశం



అమరావతి, **అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశం శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగనున్నది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. దేశ చరిత్రలోనే ఏపీలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి కేబినెట్ ఆమోదం తెలుపనుంది. రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఈ కేబినెట్ సమావేశంలో రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడనుంది. 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది. అలాగే అమరావతిలో రూ.212 కోట్లతో నిర్మించనున్న గవర్నర్ నివాసం రాజ్‌భవన్ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. కృష్ణా నదీ ఒడ్డున అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా రాజ్ భవన్ నిర్మాణం జరుగనుంది. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 25 శాతం నిధులను సీఆర్డీఏ ఇచ్చేందుకు ఆమోదించనుంది కేబినెట్. రాజధాని ప్రాంతంలో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి.. రాజధాని నగర జోనింగ్ నిబంధనల్లో గ్రీన్ సర్టి÷డ్ భవనాలు ఉండేలా అవసరమైన మార్పులు చేర్పులకు కేబినెట్ ఓకే చెప్పనుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి ఎగ్జిక్యూటీవ్ ఏజెన్సీగా సీఆర్డీఏ వ్యవహరించేలా ఏపీ కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంది. అంతేకాకుండా.. హ్యాపీ నెస్ట్, ఏపీ ఎన్నార్టీ ప్రాజెక్టులకు చెందిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజును మాఫీ చేసేందుకు కేబినెట్ ఆమోదించే ఛాన్స్ ఉంది. కొండవీడు వాగు సమీపంలో నీటి ప్రవాహాల కోసం 8400 క్యూసెక్కుల సామర్థ్యంతో మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి ఆమోదం తెలపనుంది కేబినెట్. పలు సంస్థలకు భూ కేటాయింపులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేయనుంది.

# రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

అమరావతి, **అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. వీరిలో వివిధ సంస్థల డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు ,వ్యవసాయశాఖ డైరెక్టర్: మనజీర్ జిలానీ సమూన్, ఏపీపీఎస్-సీ సెక్రటరీ: పి.రవి శుభాష్, ఏపీఎస్‌పీడీసీఎస్ చైర్మన్ అండ్ ఎండీ: శివశంకర్ లోతేటి, ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ:ఎస్.ఢిల్లీరావు, ఇంటర్ విద్య డైరెక్టర్: పి.రంజిత్ బాషా, ఏపీ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ: పి.అరుణ్‌బాబు, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ సెక్రటరీ: జేవీ మురళి, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ జాయింట్ సెక్రటరీగా టీఎస్ చేతన్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండీ:బి.నవ్య

ఏపి ఎయిర్ పోర్టు డెవలెప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండి: సివి ప్రవీణ్ ఆదిత్య,ఇన్వర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఎక్స్ అఫీషియో డిప్యూటీ సెక్రటరీ జనరల్ అడ్మినిస్ట్రేషన్: కె ఎస్ విశ్వనాథ్,సివిల్ సప్లైస్ అండ్ ఎక్స్ అఫీషియో డిప్యూటీ సెక్రటరీ (వినియోగదారుల వ్యవహారాలు) : ఆర్ గోవిందరావు, ఏపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ సెక్రటరీ: ఎస్ చిన్న రాముడు, ఏపి ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్ట్రేట్: భావనా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ: సి విష్ణు చేతన్,వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ: ఎస్ఎస్ సోబికా,ఏపీ మేరిటైమ్ బోర్డు, సీఈవో, ఏపీ మ్యారిటైం బోర్డు ఇన్‌ఫ్రాస్టెక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్తి అదనపు బాధ్యతలు: అభిషేక్ కుమార్,ర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్ట్రేట్: నూరూల్ కోమర్,రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ : రాహూల్ మీనా,కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్టేట్: అపూర్వ భరత్ శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్టిట్ మెజిస్ట్రేట్ : మంత్రి మౌర్య భరద్వాజ్, హౌసింగ్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ : సహదిత్ వెంటక్ త్రివినాగ్,ఏపీ డైయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఏపీ అమూల్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్: మురళీధర్ కొమ్మిశెట్టి (ఐఆర్ఎస్ అధికారి),ఏపీ లెథర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వీసీ ఎండీ: ప్రసన్న వెంకటేష్.,యువజన సర్వీసులు,ఎండి ఏపి సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంఎ÷-లాయిమెంట్ ప్రమోషన్ కమిషనర్ భరణి (ఐఎఫ్ఎస్ అధికారి), అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మేజిస్ట్రేట్: తిరుమణి శ్రీపూజిత నియమితులయ్యారు.

-------------

## రైతు సేవా కేంద్రాలను బలోపేతం చేయాలి...!

(మొదటి పేజి తరువాయి)

సవరించి, తదుపరి ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.రైతు సేవా కేంద్రాలను రీ-ఓరియంటేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రైతులకు సేవలందించేలా రైతు సేవా కేంద్రాలను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ సేవల విషయంలో ఇవి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. మంచి పోషక విలువల ద్వారా భూసారం పెంచాలి. ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలి. 2026 ఖరీఫ్ సీజన్‌లో సేంద్రియ సాగు చేసేలా రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి. ప్రకృతి సేద్యం ద్వారా కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలి. పోషకాల విషయంలో లోపాలను సవరించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, ఉత్పాదకత పెంపు, సేంద్రీయ సాగు ప్రోత్సాహం వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. రైతు సేవా కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు, సాంకేతిక సహాయం అందించే కేంద్రాలుగా మారాలని ఆయన సూచించారు. రీ-ఓరియంటేషన్ పక్రియ ద్వారా ఆ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి, రైతులకు మరింత సులభతరం చేయాలని తెలిపారు. భూసారం పెంపు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచి పోషక విలువలతో పంటల ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని మెరుగుపరచాలని ఆయన అన్నారు.

## ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా నిలిపివేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

### బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతోనే ఈ నిర్ణయం

హైదరాబాద్, **అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి**

తెలంగాణలో జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు అనూహ్యంగా బ్రేక్ పడింది. బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో, ఎన్నికల నోటిఫికేషన్‌ను తక్షణమే నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) గురువారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని పేర్కొంది.

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ల అమలుకు సంబంధించి హైకోర్టు ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును అనుసరించి, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లవద్దని స్పష్టం చేసింది. దీంతో కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ, ఎన్నికల కోడ్ అమలుతో పాటు నోటిఫికేషన్‌కు సంబంధించిన అన్ని కార్యక్రమాలను నిలిపివేయాలని ఎస్ఈసీ నిర్ణయించింది.ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు జరగాల్సిన ఎన్నికల ప్రక్రియ ప్రస్తుతానికి నిలిచిపోయింది. హైకోర్టు తీర్పు, ఆ తర్వాత ఎస్ఈసీ తీసుకున్న నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. బీసీ సంఘాలు, పలు రాజకీయ పార్టీలు ఈ పరిణామంపై తమ స్పందనలను వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల సంఘం తదుపరి కార్యాచరణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఇటీవల తెలంగాణ ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు, ఆ తర్వాత సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి. ఐదు దశల్లో జరిగే ఎన్నికల ప్రక్రియ ఈ నెల 9న ప్రారంభమై నవంబర్ 11న ముగియాల్సి ఉంది. కానీ, హైకోర్టు తీర్పుతో ఈ ప్రక్రియ అర్థంతరంగా నిలిచిపోయింది.

# మరోసారి డీఎస్సీ

(మొదటి పేజి తరువాయి)

విధుల్లో చేరేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.


పాఠశాల, ఇంటర్మీడియట్, కళాశాల విద్యపై ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ సచివాలయంలో గురువారం విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీఎస్సీ, టెట్ పరీక్షలకు అభ్యర్థులు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తమ దృష్టికి వచ్చిన 423 వినతుల్లో ఇప్పటికే 200 పరిష్కరించామని, మిగిలినవి విధానపరమైన, ఆర్థికపరమైన అంశాలతో ముడిపడి ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు.రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని మంత్రి లోకేశ్ తెలిపారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు పటిష్ఠమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఇందుకోసం బేస్‌లైన్ టెస్టుల నిర్వహణకు విధివిధానాలు సిద్ధం చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు డిసెంబర్ నాటికే సిలబస్ పూర్తి చేసి, ఆ తర్వాత 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు.విద్యా వ్యవస్థలో వినూత్న పద్ధతులను అధ్యయనం చేసేందుకు, రాష్ట్రంలోని 78 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సింగపూర్ పర్యటనకు పంపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, రాష్ట్రానికి కొత్తగా మంజూరైన 11 జవహర్ నవోదయ విద్యాలయాల పనులను వేగవంతం చేయాలని కోరారు.విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనపై కూడా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతిలో రూ.100 కోట్ల భారీ వ్యయంతో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి ఉత్తమమైన డిజైన్‌ను ఎంపిక చేసేందుకు 'హ్యాకథాన్' నిర్వహించాలని మంత్రి లోకేశ్ సూచించారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లోని గ్రంథాలయాలను ఆధునికీకరించాలని, స్థానిక సంస్థల నుంచి రావాల్సిన లైబ్రరీ సెస్సును వసూలు చేయాలని ఆదేశించారు.

# ప్రజాభిప్రాయ సేకరణలో మెరుగైన శాతాన్ని సాధిస్తాం.

## రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతం చేస్తాం.

## జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 09:** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణలో నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సంబంధిత శాఖాధికారులు పరస్పర సమన్వయంతో సమగ్ర ప్రణాళిక ప్రకారం పని చేయాలని ఆమె ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆధ్వర్యంలో ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లతో సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్‌లో డాక్యుమెంట్ అప్‌లోడ్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ విభాగం యొక్క మూడు అంచెల నిర్మాణం, సీజనల్ వ్యాధుల నివారణ, మందుల పంపిణీ, ఆసుపత్రుల్లో పారిశుధ్యం, రోగ నిర్ధారణ సేవలు, కొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ, రైతు సేవా కేంద్రాల తనిఖీలు, రైస్ మిల్లుల ట్యాగింగ్, ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన (పీఎంఏజివై) పురోగతి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ మొత్తాల చెల్లింపులు, ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాల పారవేత, పెన్షన్ పునఃమూల్యాంకనం వంటి పలు అంశాలపై సమీక్ష చేపట్టారు. నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రామునాయక్, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో ప్రజాభిప్రాయ సేకరణ అంశాన్ని అత్యంత ప్రాముఖ్యంగా పరిగణిస్తున్నామని, ప్రజల అభిప్రాయాలను సమగ్రంగా సేకరించి మెరుగైన శాతం సాధించడమే లక్ష్యమని తెలిపారు. ఇటీవల తాను బేతంచర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలో ఉన్న మద్దిలేటి స్వామి ఆలయాన్ని సందర్శించారని, ఆలయంలో ప్రాకారం, గోపురం, మరుగుదొడ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. ఆలయంలో ప్రసాద నాణ్యతను పరిశీలించి ప్రతిరోజూ తాజాగా ప్రసాదం తయారు చేసేలా ఆలయ నిర్వాహకులకు సూచనలు ఇచ్చినట్లు ప్రధాన కార్యదర్శికి వివరించారు. రెవెన్యూ అంశాలపైనా జిల్లా పరిపాలన ప్రత్యేక దృష్టి సారిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 25 వేల జాయింట్ ఎల్పిఎంలు పరిష్కరించబడ్డాయని, పెండింగులో ఉన్నవాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భూ సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసి, భూసంబంధిత వివాదాల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు సి.ఎస్. మాట్లాడుతూ ప్రజా సేవలు గ్రామ, వార్డు స్థాయిల్లో సమర్థవంతంగా అమలవ్వాలనే దిశగా అధికారులు కృషి చేయాలని, ప్రజల విశ్వాసం పొందడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని సూచించారు.

# కాశీ నుంచి కన్యాకుమారి వరకు

# వైద్యుల సాహస సైకిల్ యాత్ర అభినందనీయం.

## వైద్యుల సాహస సైకిల్ యాత్రకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఘన స్వాగతం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 09:** ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్, బోన్ క్యాన్సర్ నివారణకు ప్రజల్లో అవగాహన పెంచి చైతన్యం కలిగించేందుకు యువ వైద్యుల సాహస ప్రయత్నం గొప్పదని, అందులో ఐదు మంది యువ మహిళా కూడా సైకిల్ తొక్కుతూ పాల్గొనడం అభినందనీయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి ( కాశీ ) నుంచి తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి వరకు 15 మంది యువ వైద్యులు, అందులో 5 మంది యువ మహిళా వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేస్తూ బోన్ క్యాన్సర్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం కర్నూలు నగరంకు చేరుకున్నారు. నేటికీ సుమారు 3 వేల కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కుతూ కర్నూలు టోల్ ఫ్లాజా వద్దకు చేరుకోగానే నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సాహస వైద్య బృందంకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బి పి, షుగర్ కన్నా క్యాన్సర్ వ్యాధి ప్రజలను పీడిస్తుందని, కర్నూలు జిల్లాలో అత్యధిక క్యాన్సర్ వ్యాధిగ్రస్థులు ఉండడం ఆందోళన కలిగిస్తుందని, ప్రతి కుటుంబంలో ఒకరు క్యాన్సర్ జబ్బుతో భాద పడుతున్నారని, కలుషిత ఆహారం, వాతావరణంలో మార్పుల వల్ల క్యాన్సర్ జబ్బులు వస్తున్నాయని, ముందు శరీరంను పరీక్షించి వ్యాధి లక్ష్యణాలు కనబడితే వెంటనే డాక్టర్ వద్ద చికిత్స చేయించుకోవాలనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనలు చేశారు. కాన్సర్, బోన్ క్యాన్సర్ వ్యాధి నుంచి ప్రజలు మీకు మీరే కాపాడుకోవాలని, ప్రభుత్వం అందించే ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోవాలని, ముందుగా గుర్తిస్తే వ్యాధి పెరగకుండా అదుపు చేసుకోవచ్చని, వ్యాధిని నివారించుకోవచ్చని, దేశ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేయడం గొప్ప విషయం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కాశీ నుంచి కన్యాకుమారి వరకు సాహస సైకిల్ యాత్ర చేస్తున్న 15 మంది వైద్య బృందం, వారి సహాయకులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కర్నూలులోని ఆమె ఇంట్లో గురువారం రాత్రి బస ఏర్పాటు చేశారు. కర్నూలు టోల్ ఫ్లాజా వద్ద వైద్య బృందంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో పాటు కర్నూలు డీ ఎస్ పి మహబూబ్ బాషా, టీడీపీ సీనియర్ నాయకులు మల్లెల పుల్లారెడ్డి, వేముల శ్రీధర్ శెట్టి, రాయలసీమ ఉద్యమ నాయకులు సీమ కృష్ణ, నాగభూషణం, గణేష్, కిషోర్ తదితరులు స్వాగతం పలికి కన్యాకుమారి వరకు మీ సాహస యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటి వరకు వారి వెంట వచ్చారు.

# మైనారిటీ యువతకు ఖతార్ లో ఉద్యోగ అవకాశాలు.

## 13న విజయవాడలో ఎంపిక ఇంటర్వ్యూ లు.-నిరుద్యోగ మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలి.

## రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి.




**ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబరు 09:** రాష్ట్రంలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు ఖతార్ దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూటమి ప్రభుత్వం కల్పించడంలో భాగంగా ప్రత్యేకంగా ఎంపిక ఇంటర్వ్యూ లను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ప్రభుత్వం, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (ఓఎంసిఏపీ)ద్వారా ఖతార్ దేశంలోని దోహా ప్రాంతంలో హోమ్ కేర్ నర్స్ (రిజిస్టర్డ్ నర్స్) ఉద్యోగాల కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు. అర్హులైన మైనారిటీ వర్గాల యువతీ యువకులు ఈ క్రింద తెలపబడిన రిజిస్ట్రేషన్ లింక్ **(http://naipunyam.ap.gov.in/)** ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

హోమ్ కేర్ నర్స్ ఉద్యోగానికి దరఖాస్తు చేసే యువతీ యువకుల వయస్సు 21 నుంచి 40 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. బి.ఎస్సీ లేదా జి.ఎన్.యమ్ నర్సింగ్ విద్యార్హత ఉండి, అనుభవం కూడా ఉండాలన్నారు.

ఎంపికైన వారికి నెలకు జీతము సుమారు రూ. 1.20 లక్షలును ఆదాయపు పన్నును మినహాయించి పొందవచ్చునని, ఉచిత వసతి,రవాణా సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా నమోదును ఈనెల 12వ తేదీ లోపు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలను 13 వ తేదీ నిర్వహించడం జరుగుతుందని,రిజిస్ట్రేషన్ చేసుకోలేక పోయినవారు అదే రోజు ఉదయ%శీ% 10గంటలకు ఓ ఎం సి ఏ పి కార్యాలయం, గవర్నమెంట్ ఐ.టి.ఐ. కాంపస్, రమేష్ ఆసుపత్రి రోడ్డు, విజయవాడ -520008 నందు జరిగే ఇంటర్వ్యూకు నేరుగా హాజరు కావచ్చునని మంత్రి ఫరూక్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మైనారిటీ వర్గాల అభివృద్ధికి అందించబడుతున్న ఈ అవకాశాన్ని బి.ఎస్సీ/నర్సింగ్ అర్హత కలిగిన మైనారిటీ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని మంత్రి సూచించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు కోసం 9988853335,8712655686, 8790118349, 8790117279,ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించడం ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# చిట్టిబొట్ల భరద్వాజ శర్మని ఘనంగా సన్మానించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 09:** శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని చిట్టిబొట్ల భరద్వాజ శర్మకి నంద్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, త్యాగరాజు స్వామి దేవస్థానం చైర్మన్ ఊడుమాల్పూరం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు మాట్లాడుతూ చిట్టిబొట్ల భరద్వాజ శర్మ ఎంతో సౌమ్యుడని కొనియాడారు. ఆ పరమేశ్వరుడికి సేవ చేసుకునే అవకాశం రావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. చిట్టిబొట్ల భరద్వాజ శర్మ శ్రీశైలం దేవస్థానం ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని, మంచి పేరు ప్రఖ్యాతలు గడించాలని ఆకాంక్షించారు. అనంతరం నాయి బ్రాహ్మణ మిత్రులు తిరుపతయ్య, పెద్ద రాంపుల్లయ్య, రామ మద్దయ్య విశ్వనగర్ టీడీపీ ఇంచార్జ్, జిల్లెల్ల చిన్న రాంపుల్లయ్య ప్రెసిడెంట్, దుర్వేసి వెంకటేశ్వర్లు (ప్రెసిడెంట్) లు దుశాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈనెల 18న శ్రీ ధన్వంతరి మహర్షి జయంతిని పురస్కరించుకొని నంద్యాల శ్రీ త్యాగరాజ స్వామి దేవాలయం నందు ప్రతి సంవత్సరం నిర్వహించే నాదస్వరం విద్వాంసులకు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ధన్వంతరి వైద్యులకు, వచ్చిన అతిథులకు గౌరవ సన్మానం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు.

# ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటికి హిందూ ధర్మ ప్రచారం చెయ్యాలి.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవంలో పాల్గొన్న శిరివెళ్ల మండలహిందువులు.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల అక్టోబర్ 09:**దదేశంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి హిందూ ధర్మ ప్రచారాన్ని చేపట్టాలని దీనికి అనుగుణంగా హిందూ ధర్మం కోసం, దేశం కోసం పనిచేసే హిందువులను కలపడం కోసం శతాబ్ది కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మహానంది లో జరిగే ఉత్సవ కార్యక్రమంలో ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన కమతం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సమాజంలో దేశభక్తి భావనలు నిర్మాణం చేస్తూ రాష్ట్ర స్వయం సేవక సంఘ ఈ విజయదశమి కి శతాబ్దలో అడుగుపెట్టిన నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేస్తూ శతాబ్ది కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దేశ భవిష్యత్తు కోసం హిందువులంతా ఐక్యంగా ఉండి సమాజంలో దేశభక్తి భావనకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరమ పూజ నియ డాక్టర్ కేశవరావు బలి రామ్ హెడ్గే వారు రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని 1925లో విజయదశమి పర్వదినాన స్థాపించారు. సమరసతతో కూడిన సంఘటిత భారతదేశ నిర్మాణంలో నిమగ్నమై సంఘం ఈ విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. యువత ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాయకంగా పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైవి రామయ్య, కంబయ్య,రాజశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, నిరంజన్, ప్రసాద్ తదితర ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన జనసేన పార్టీ సీనియర్ నాయకులుపెసరాయి చాంద్ బాషా.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ అక్టోబర్ 09:** సిరివెళ్ల మండల కేంద్రంలో డేగలపేట ఒకటో వార్డులో ఐదవ నెంబర్ రేషన్ షాపు డీలర్ షేక్ జాని బాబు, సచివాలయం కార్యదర్శి ఉద్యోగి(మహిళా పోలీస్) ఎస్ షాహీన్ బి తో కలిసి జనసేన పార్టీ సీనియర్ నాయకులు పెసరాయి చాంద్ బాషా ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు పెసరాయి చాంద్ బాషా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కొత్త పథకాలను తీసుకొచ్చి అమలు చేస్తున్నామని తెలిపారు. మెగా డీఎస్సీ, “దీపం” పథకం, “తల్లికి వందనం”, “స్త్రీ శక్తి”, “అన్నదాత సుఖీభవ” వంటి పథకాల ద్వారా మహిళలు, రైతులు, పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులలో సీఎం మంత్రి లాంటి నాయకుల ఫోటోలు లేకుండా ప్రభుత్వ రాజముద్రతో కార్డులు పంపిణీ చేయడం హర్షణీయం అని అన్నారు. ఇప్పుడు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా మరింత పారదర్శకతతో, వేగవంతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుల దాకా చేరుతాయని పేర్కొన్నారు. ఆర్థికంగా ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ, అభివృద్ధి %-% సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

# విజయానికేతన్ స్కూల్ కు వెళ్లాలంటే రాంగ్ రూట్ లో వెళ్ళాలి.

**విద్యార్థుల తల్లిదండ్రుల ప్రాణాలు పోయిన పట్టించుకోని అధికారులు.**



**ఆంధ్ర ప్రగతి పాణ్యం అక్టోబర్ 09:** పాణ్యం మండలం లో విజయానికేతన్ స్కూల్ కు సర్వేసు రోడ్డు లేనందున ఎదురుగ్గ వస్తున్న బైక్ డీ కొనడం జరిగింది. నిన్న జరిగిన రెండు బైక్ ల ఆక్సిడెంట్ చాలా బాధాకరమైన విశయం... పై ఈ రోజు స్థానిక ఎమ్మార్వో కు ఫిర్యాదు చేయడం జరిగింది. పాణ్యం మండలం లో విజయానికేతన్ స్కూల్ కు సరైన రహదారి లేదు, స్కూల్ కు సర్వేసు రోడ్డు వేసుకోవాలని మండలం లో గత సంవత్సరాలనుండి చెపుతున్న ప్రభుత్వలు మారిపోతున్నాయి తప్ప స్థానిక ఎంఈఓ, డీఈవో, ల అధికారులు చూసి చూడనట్టు గా వ్యవహారిస్తున్నారు. అని ఈ రోజు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అయినా ఆ స్కూల్ లో జరిగే పరిస్థితి లు, అధికఫీజులు, అనుమతిలేని హాస్టల్, రోడ్డు సేఫ్టీ, ఫైర్ సర్టిఫికెట్, ఇలాంటివి చాలా ఉన్నాయి. ఈ ప్రభుత్వ అయినా చొరవ తీసుకొని అధికారులు నిర్లక్ష్యం వీడి ఆ స్కూల్ కు సర్వేస్ రోడ్డు వారం రోజుల్లో వేసుకోవాలని అలాగే రోడ్డు ప్రమాదం లో జరిగిన సౌజన్య కుటుంబం న్ని ప్రభుత్వం ఆదు కోవాలని ఆమె తొందరగా కోలుకోవాలని కోరుకుంటూ ఈ రోజు ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి బత్తిని ప్రతాప్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో నరేంద్ర నాథ్ రెడ్డి కీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో మండలం నాయకులు వేణు రాజు నాజర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ అక్టోబర్ 09:** నంద్యాల మండలములోని కొత్తపల్లె గ్రామములో వరి పంటలో ఎలుకల ఉధృతి తగ్గించటానికి మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమము చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి, నంద్యాల వారు మాట్లాడుతూ వరి పంటలో ఎలుకల దాదాపు 8-10 శాతము నష్టము కలిగిస్తాయని, ఒక ఏకరాలో 15-20 ఎలుకల బోరియలు వున్న ప్రాంతాలలో రైతులందరూ కలసి సామూహికంగా ఒకే రోజు ఈ ఎలుకల మందును వాడాలి అని తెలియజేశారు. అదేవిధంగా ఎరలను పెట్టే ముందు రోజు ఎలుకల బోరియలను మట్టితో మూసి వేయాలి తరువాత మరుసటి రోజు ఎలుకలు వుండి ఎలుకల ద్వారా తెరువబడిన బోరియలలో బ్రోమోడియాలోన్ 0.25% ఎరలను వుంచాలి.ఒక కేజీ ఎరను తయారు చేసుకోవటానికి 960 గ్రాములు నూకలు, 20 యం.యల్ నూనె మరియు 20 గ్రాములు బ్రోమోడియాలోన్ 0.25% మందును కలుపుకొని 10 గ్రాములు ఒక ప్యాకెట్ గా చేసుకొని ఎలుకల బొరియలు వున్న చోట వుంచడం వలన ఎలుకలు వాటిని తిని 2-3 రోజుల తరువాత చనిపోవటం జరుగుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ నారాయణ, వ్యవసాయ విస్తరణాధికారి మహేష్, వ్యవసాయ సహాయకులు సురేష్ రెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో వున్నా ఫీజ్ రియాంబర్స్ మెంట్ విడుదల చేయాలి.



**ఆంధ్ర ప్రగతి వెల్దుర్తి అక్టోబర్ 09:** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని వెల్దుర్తి మండలంలోని కేవిఆర్ జూనియర్ కళాశాల లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు నాగ సురేంద్ర యాదవ్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు గత 6 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 6400 కోట్లకు పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన విద్యార్థుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని అన్నారు. అలాగే జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ ఎంబీఏ ఎంసీఏ బి ఇ డి లాంటి కోర్సులు చదువుతున్న విద్యార్థులు కూడా స్కాలర్షిప్ ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.లేక పోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్య .మహి.రాజేష్.సురేష్, రాజు పాల్గొన్నారు.

# 4 వ వార్డు లో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:**
నంద్యాల పట్టణంలోని 4వ వార్డు నందు 4 వ వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ మజీద్ ఏర్పాటుచేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ హాజరై తన చేతులా మీదుగా పంపిణి చేశారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం లాగా ఎవరి ఫోటో వేయకుండా కేవలం ఆంధ్రప్రదేశ్ అధికారిక ముద్రణ మాత్రమే వేసి స్మార్ట్ కార్డును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ స్మార్ట్ కార్డ్ వల్ల రేషన్ సమాచారం మన మొబైల్ లోనే చూసుకోవచ్చు నెలనెలా రేషన్ పంపిణీ ఏ విధంగా తీసుకున్నామో ఎప్పటికప్పుడు మనం తెలుసుకోవచ్చు అని ప్రజలకు తెలియజేయడం జరిగిందని ప్రజలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్, సుబ్బ లక్ష్మయ్య, పబ్బతి వేణు , పల్లె వెంకటసుబ్బయ్య , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఉస్మాన్, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీ వరప్రసాదరావు, సచివాలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేసిన టీడీపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్.జె ప్రకాష్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:**
ఎస్సీ వర్గీకరణ చేసిన టీడీపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జాతీయ కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల టిడిపి పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్.జె ప్రకాష్ మాదిగఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్.జె ప్రకాష్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 ఏళ్లుగా తాము అలుపెరుగని ఎన్నో పోరాటాలను చేస్తూ వచ్చామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగ బద్ధంగా చేసిన తెలుగుదేశం పార్టీకి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీవీ సుబ్బయ్య మాదిగ, రాష్ట్ర నాయకులు గద్దల చిన్న వెంకటేశ్వర్లు, కిట్టన్న మాదిగ,గంధం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు ఎన్ లక్ష్మణ్ మాదిగ, జిల్లా నాయకులు మధు, ఎల్లయ్య, సర్వయ్య, రాజశేఖర్ మరియు బీసీ నాయకులు నాగ శేషు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ చీప్ రాజకీయాలకు టీడీపీ చెక్ !

**- భారతరత్న అంబేద్కర్ ను అవమానించిన వైసీపీ పార్టీ. - నంద్యాలలో భారీ నిరసన ఎన్ఎండి ఫిరోజ్.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:**
నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అధ్యక్షతన నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మరియు జిల్లా ముఖ్య నాయకులందరూ కలిసి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళు లార్పించి వైసీపీ పార్టీ చేస్తున్న నీచ రాజకీయాలను ఖండిస్తూ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇటీవల చిత్తూరు జిల్లా దేవళంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నేతలు నిప్పు పెట్టిన ఘోర ఘటనను తెలుగుదేశం పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ ఘటన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలపై, ఆయన సమానత్వ భావనపై వైసీపీ నేతలు చేస్తున్న చెత్త రాజకీయాలకు నిదర్శనం అని ఎన్ఎండి ఫిరోజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా సమాజంలో అణగారిన వర్గాలకు ఆశాకిరణంగా నిలిచిన అంబేద్కర్ ని అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడం వంటిదన్నారు. వైసీపీ పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టడానికి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి నుండి ప్రజల



దృష్టి మరల్చడానికి ఇలాంటి చీప్ రాజకీయాలు చేస్తోందని ఫిరోజ్ తీవ్రంగా ఖండించారు. అలాగే, కూటమి ప్రభుత్వం నిందితులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ స్ఫూర్తిని అనుసరిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని ఫిరోజ్ పిలుపునిచ్చారు.

# నరాల జయ చంద్రా రెడ్డి మృతికి కళారాధన నివాళి.

**నంద్యాల సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ గా నంద్యాల పట్టణానికి విశిష్ట సేవలు.**

**సాంస్కృతిక, కళా రంగాలను విశేషంగా ప్రోత్సహించిన జయ చంద్రారెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:**
నంద్యాల సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలు అందించిన నరాల జయ చంద్రారెడ్డి బుధవారం హైదరాబాదులో మృతికి కళారాధన నంద్యాల సాంస్కృతిక సంస్థ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల సిటీ కేబుల్ కు అనేక సంవత్సరాలు మేనేజింగ్ డైరెక్టర్ గా జయ చంద్రా రెడ్డి నంద్యాల పట్టణంలో కేబుల్ టీవీ ప్రసారాలు విస్తృత కావడంలో విశేషంగా సేవలు అందించారని గుర్తు చేశారు. దసరా ,సంక్రాంతి పండుగల సందర్భంలో కేబుల్ టీవీ



దివంగత నంద్యాల కేబుల్ టీవీ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ నరాల జయ చంద్రారెడ్డి.

ఆధ్వర్యంలో, కేబుల్ టీవీ ఆపరేటర్ల సంఘం సహకారంతో కళారాధన నిర్వహణలో అనేక సంవత్సరాలు ముగ్గులు, దసరా శక్తి వేషాలు, మహిళలకు ప్రత్యేకమైన శిరోజాలంకరణ, మెహందీ, పుష్పాలంకరణ, వంటల పోటీలు, యువతకు శాస్త్రీయ ఆధునిక నృత్య పోటీలు నిర్వహించి సాంస్కృతిక కళారంగానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. దసరా శక్తి వేషాలను నంద్యాలలో పునరుద్ధరించి అనేక సంవత్సరాలు నిర్వహించారని, ఇటీవల దసరాకు ముందు కూడా హైదరాబాదులో అనారోగ్యంతో ఉన్న సమయంలో కూడా దసరా శక్తి వేషాల పోటీల గురించి ఆసక్తి కనపరిచారని తెలిపారు. వ్యక్తిగతంగా కూడా మంచి అనుబంధం ఉన్న వ్యక్తి మృతి తీవ్ర విచారాన్ని కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.
వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కళారాధన తరపున ప్రార్థిస్తున్నామని అన్నారు.

# జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి.

## ఏఎస్పీ యుగంధర్ బాబుకు వినతిపత్రం ఇచ్చిన నంద్యాల జిల్లా జర్నలిస్ట్ జేఏసీ నాయకులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:**
లనంద్యాల జిల్లా కేంద్రంలో నిర్భయంగా వార్తలు పాత్రికేయలపై నమోదు అయిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని జర్నలిస్టుల స్వేచ్ఛను కాపాడాలని నంద్యాల జర్నలిస్టుల జేఏసీ గురువారం స్థానిక ఏఎస్పీకి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఎఎస్పీ యుగంధర్ బాబుకు జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించి సీఐ కంబగిరి రాముడు మహిళలకు చేసిన అన్యాయాన్ని వివరించారు.ఓ ఒంటరి మహిళ ఆవేదనను ప్రచురిస్తే తప్పుడు కేసులు బనాయించి మీడియాకు సంకెళ్ళు వేయాలని చూడడం సరి కాదని జర్నలిస్టులు కోరారు. వార్తలు ప్రచురించిన వారిపైన కేసులు పెడుతూ బెదిరింపులకు పాల్పడి,తన తప్పును కప్పి పుచ్చుకోవడానికి యత్నిస్తున్న సీఐ కంబగిరి రాముడు గతంలో అనేక మార్లు సస్పెండ్ అయినా ఆయన తీరు మారదని ఎఎస్పీకి వివరించారు.
ఇంకా మహిళతో తన వివాహేతర సంబంధం బయటకు వస్తే ఉద్యోగ బాధ్యతలపైన ఇబ్బందులు వస్తాయని కులాల మధ్య చిచ్చు పెట్టడం బాధాకరం అన్నారు.రానున్న కాలంలో నంద్యాలలో కుల,మతాలకు మధ్య చిచ్చు పెట్టే విధంగా ధర్నాలు చేయించడం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిస్తూ తన మెడకు తానే కత్తి చుట్టుకున్న చందంగా ఉంది.ఇలాగే ఖాకీలు కరెక్టుగా ఉంటే స్టేషన్ కు మహిళలను రావాలని వాట్సాప్ లో మహిళతో చాటింగ్ చేస్తూ అడ్డంగా దొరికిపోయి ఇలా వాస్తవాలను తప్పు దారి పట్టించేందుకు క్యాస్ట్ కార్డు వాడుకోవడం శోచనీయమన్నారు.గౌరవ ప్రదమైన వృత్తిలో ఉంటూ వృత్తికే కళంకం తెచ్చేలా ప్రవర్తించడం పట్ల సోషల్ మీడియాలో ఆయన తీరు పట్ల వ్యతిరేకత పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నారు. అంతే కాకుండా,జిల్లాల్లోని ఆత్మకూరు,శ్రీశైలం తదితర ప్రాంతాల్లో జర్నలిస్టులు అంతా సంఘటితంతో అధికారులకు వినతి పత్రాలు అందజేసి సాటి జర్నలిస్టులకు అండగా నిలవడం శుభసూచకమన్నారు. రానున్న కాలంలో అసత్య ప్రచారాలు చేయిస్తున్న పోలీసు ఉద్యోగి అయిన కంబగిరి రాముడుపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ పాత్రికేయులతో పాటు నంద్యాల జర్నలిస్ట్ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వైద్య సేవలో మిన్నగా ఉన్న ఎన్టీఆర్ వైద్య సేవను నిర్వీర్యం చేయకండి.

## ప్రైవేట్ ఆసుపత్రులకు బకాయిలను చెల్లించి ఎన్టీఆర్ వైద్య సేవలను పున ప్రారంభించండి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:**
రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్టీఆర్ వైద్య సేవలను నిర్వీర్యం చేయాలని చూడడం విచారకరమని ప్రైవేట్ ఆసుపత్రులకు ఉన్న బకాయిలను చెల్లించి పునః ప్రారంభించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ఒక ప్రకటన తెలిపారు. నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న. అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాముడు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు నుండి 2,700 కోట్లు బకాయిలు ఉన్నాయని వాటిని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ అక్టోబర్ 10వ తేదీ నుండి అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వానికి అలిమిట్టం చేయడం పేద ప్రజలకు ఎంతో అండగా ఉన్న ఎన్టీఆర్ వైద్య సేవలను అమలు కాకుండా జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు అనేక ఉచిత పథకాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని వైద్య సేవ బకాయిలు చెల్లించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేసి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకోవడం తగదని అన్నారు.
వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ స్పెషాలిటీ ఆసుపత్రులకు ఉన్న బకాయిలను చెల్లించి ఎన్టీఆర్ వైద్య సేవలను పున ప్రారంభించాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని పై నాయకులు హెచ్చరించారు.

# శరీర నిర్మాణ శాస్త్రవేత్త, వైద్యుడు గాబ్రియల్ ఫెలోపియో సేవలు చిరస్మరణీయం.

## సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు అక్టోబర్ 09:**
అక్టోబర్ 09 న ప్రపంచ ప్రసిద్ధిచెందిన శరీర నిర్మాణ శాస్త్రవేత్త, వైద్యుడు గాబ్రియల్ ఫెలోపియోగారి వర్ధంతి సందర్భంగాకర్నూల్ పట్టణంలోని డిఎంహెచ్ఓ ఆఫీస్ నందు కర్నూల్ డి ఎంహెచ్ఓ డాక్టర్ పి. శాంతికళ అధ్యక్షతన సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ప్రపంచ ప్రసిద్ధిచెందిన శరీర నిర్మాణ శాస్త్రవేత్త, వైద్యుడు గాబ్రియల్ ఫెలోపియో వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.
ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్ ,ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మహేష్, మహేశ్వర ప్రసాద్, ఎస్ఓ హేమ సుందర్ , డెమో ప్రకాష్ రాజ్, హెల్త్ ఎడ్యుకేటర్ పద్మావతి, డి ఎం హెచ్ ఓ ఆఫీస్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ పి. శాంతికళ సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని డీఎంహెచ్ఓ డాక్టర్ పి.శాంతి కళ, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.
ఫెలోపియస్ గా ప్రసిద్ధిచెందిన గాబ్రియల్ ఫెలోపియో 1523 లో జన్మించారు. ప్రపంచ ప్రసిద్ధిచెందిన శరీర నిర్మాణ శాస్త్రవేత్త, వైద్యుడు. ఇతడు 16వ శతాబ్దపు ఇటలీ దేశానికి చెందిన వారు. ఫెలోపియన్ నాళాలు స్త్రీ జననేంద్రియ వ్యవస్థలో ఒక భాగము. ఈ నాళాలు










అండాశయం నుండి గర్భకోశం వరకు వ్యాపించి ఉంటాయి. ఇటలీకి చెందిన వైద్య శాస్త్రవేత్త గాబ్రియల్ ఫెలోపియో పేరుమీద వీటికి నామకరణం జరిగింది. ఈయన 9 -10-1562 దివంగతులయ్యారు. ఇటువంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటూ దేశంలోని విద్యార్థులందరూ సమాజసేవ లో భాగస్వాములై దేశానికి సేవ చెయ్యాలనిడిఎంహెచ్ఓ డాక్టర్ పి శాంతి కళ సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.
అలాగే ప్రజలు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహణ కలిగి ఉండి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు. ,నీటిని వృధా చేయకుండ జల సంక్షోభాన్ని అరికట్టాలని, విద్యార్థులు అనవసరంగా స్మార్ట్ ఫోన్ ఎక్కువ వాడకుడదని తెలియజేశారు.ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులను సంప్రదించకుండా నొప్పులు మాత్రలు వాడరాదు.చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకోవాలని,నీళ్ళు శరీరానికి తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని డీఎంహెచ్ఓ డాక్టర్ పి.శాంతి కళ, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు

# ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దాం

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి**
అధికారులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా అధికారులను ఆదేశించారు.జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు టోల్గేట్ సమీపంలోని రాగమయూరి వద్ద ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ సమీపంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో పర్యటన ఏర్పాట్లకు సంబంధించిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్ కి సంబంధించిన ఏర్పాట్ల పురోగతి గురించి ఆర్ అండ్ బి ఎస్ఈ తో ఆరా తీశారు. ఆర్ అండ్ బి ఎస్ఈ స్పందిస్తూ ప్రధాన మంత్రి కొరకు 3 హెలిప్యాడ్ లను ఏర్పాటు చేయడం జరుగుతోందని, గ్రావెల్ వేశామని, మెటల్ లేయర్, బిటి లేయర్ వేయాల్సి ఉందని, దీనిని వేగవంతంగా పూర్తి చేస్తామని ఆర్ అండ్ బి ఎస్ఈ కలెక్టర్ కి వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కొరకు ఏర్పాటు



చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని ఎస్ఈ పేర్కొన్నారు. 11 పార్కింగ్ ప్రదేశాల్లో మొక్కలు తొలిగించే పనులు, లెవెలింగ్ పనులు పూర్తి చేశారని, ఇంటర్నల్ రోడ్స్ 11 వ తేదీ నాటికి పూర్తి చేయాలని పేర్కొన్నారు.

# మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 125వ వర్ధంతి.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు అక్టోబర్ 09:**భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 125 వ వర్ధంతి మరియు బహుజనుల ఆశాజ్యోతి మహిళల పక్షపాతి, అలుపెరుగని పోరాట యోధుడు మాన్యశ్రీ కాన్షీరామ్ 19 వ వర్ధంతి సందర్భంగా యస్సీ యస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలే భార్య సావిత్రిబాయి పూలే తో పాటు దళిత బాలికలకు,మహిళలకు విద్యను అందించడంలో ప్రధాన పాత్ర పోషించిన భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ సేవలు చిరస్మరణీయం అని ఆమె అన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ మాట్లాడుతూ లికులాన్ని నిర్మూలిద్దాం బహుజన సమాజాన్ని నిర్మిద్దాం నినాదంతో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టి బహుజనుల గొంతుకైన పోరాట యోధులు మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. రాజ్యాధికారం కోసం కృషి చేసి దళిత మహిళను ముఖ్యమంత్రి ని చేసిన మహనీయులు బహుజనుల ఆశాజ్యోతి కాన్షీరామ్ అని ఆమె అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వదిలి వెళ్ళిన బాధ్యతలను కాన్షీరామ్ తన భుజాన వేసుకొని బహుజన రాజ్యాధికారం కోసం అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కీ రుచిని బహుజనులకు చూపించినది మాత్రం కాన్షీరామ్ అని ఆమె అన్నారు. బహుజనులపై దాడులు,అత్యాచారాలు, వివక్షత పోవాలంటే మనం రాజ్యాధికారం చేపట్టాలని చెప్పిన బహుజన మేధావి మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాలెం రాధ, కటికె భాను, ఈరమ్మ , ఆకుతోట పద్మావతి ,ఖాసీంబి, రేవతి, షేకున్ బీ, కొమ్ము పెద్దక్క, ఖాజాబీ రంగమ్మ , లక్ష్మీ, కళావతి, అమీనా తదితరులు పాల్గొన్నారు.

# ఖతార్ దేశంలో నంద్యాల జిల్లా మైనార్టీ యువతీయువకులకు ఉద్యోగ అవకాశాలు. - ఎన్ఎండి ఫిరోజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:**
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సూచన మేరకు, మైనారిటీ అభ్యర్థుల కోసం ఖతర్ దేశంలోని దోహా నగరంలో హెూంకేర్ నర్స్ ఉద్యోగావకాశాలు ప్రకటించబడ్డాయన్నారు.



ఈ నియామకాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి సబిహా పర్వీన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో జరుగుతున్నాయని బి ఎస్సీ / జి ఎన్ ఎం నర్సింగ్ విద్యార్హత కల్గి 21 నుండి 40 సంవత్సరాల యువతీయువకులు దరఖాస్తు చేసుకోగలరున్నారు. ఈ ఉద్యోగ అవకాశానికి ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5250 సుమారు ?1,20,000 రూపాయలు జీతం, ఉచిత నివాసం, వైద్య సౌకర్యం, రవాణా, వీసా మరియు విమాన ఛార్జీలు, ప్రతి సంవత్సరం 20 రోజుల సెలవు లభిస్తాయన్నారు. విద్యా అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 11, 2025 నాటికి తమ పాస్పోర్ట్, విద్యా మరియు అనుభవ సర్టిఫికేట్లను, దరఖాస్తు ఫారం నంద్యాల ఉర్దూ అకాడమీ సెంటర్ - ఎన్టీఆర్ షాదీ ఖానా సమర్పించాలన్నారు. **సంప్రదించవలసిన నెంబర్లు** :7780309754కావున ఈ అవకాశాన్ని మైనారిటీ యువతీయువకులు తప్పక వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో ఫిరోజ్ మరియు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి సబిహా పర్వీన్ తెలిపారు.

# నంద్యాల జిల్లా జేసీ విష్ణుచరణ్ బదిలీ.. కొత్త జేసీగా కొల్లాబత్తుల కార్తీక్ నియామకం.!

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:** నంద్యాల జిల్లా పరిపాలనలో ఊహించని మార్పు చోటుచేసుకుంది. జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ)గా సమర్థవంతంగా విధులు నిర్వహించిన ఐఏఎస్ అధికారి విష్ణుచరణ్ హఠాత్తుగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో, రాష్ట్ర ప్రభుత్వం కొల్లాబత్తుల కార్తీక్‌ను తక్షణమే కొత్త జేసీగా నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.



ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా గురువారం సాయంత్రం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. 2019 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన విష్ణుచరణ్‌ను బదిలీ చేసి, సామాజిక సంక్షేమ శాఖ (సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్)లో డిప్యూటీ సెక్రటరీగా నియమించారు.కొత్త జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ త్వరలోనే నంద్యాల జిల్లా జేసీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, రెవెన్యూ యంత్రాంగం పటిష్టత, అభివృద్ధి కార్యక్రమాలకు వేగం పెంచడం వంటి అంశాలపై ఆయన దృష్టి సారించనున్నారు. ఈ కీలక బదిలీ జిల్లా యంత్రాంగంలో కొత్త చర్చకు దారితీసింది.

# జీఎస్టీ సంస్కరణలతో అన్ని వర్గాల్లో ఉత్సాహం.

**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 09:**
జీఎస్టీలో సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తోందని కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, ఇంటింటికి తిరిగి జిఎస్టి సంస్కరణ పత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ..జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు.జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుంది అన్నారు.



లిఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, జనసేన మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, మరియు టిడిపి, జనసేన, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల తీరు మారేదెప్పుడు?

**గుడివాడ, అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి**

సంక్షేమ హాస్టళ్లు ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఓట్ల పథకాలపై ఉన్న శ్రద్ధ హాస్టళ్లపై లేదు. పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ ఉన్నత విద్యావంతులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది. రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో పేద, అణగారిన వర్గాలకు చెందిన లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో



నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. తెలంగాణలో ఘనత వహించిన కెసిఆర్ పాలనలో హాస్టళ్లు ఘనంగా వెలిగాయని, ఇప్పుడు హాస్టళ్లలో మరణ మృదంగం మోగుతోందని ఇటీవలి కాలంలో కెటిఆర్ బృందం ఘోషించింది. మరి పదేళ్లలో హాస్టళ్లు బాగుంటే..బాగుచేసి ఉంటే ఇప్పుడే ఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి వచ్చిందో నాటి బిఆర్ఎస్ పాలకులు చెప్పలేకపోయారు. పదేళ్ల అధికారం మత్తులో అంతా బాగుందని ప్రచారం చేసుకున్నారు. బంగారు పళ్లెంలో పిల్లలు భోంచేస్తున్నారని బిల్డప్ ఇచ్చారు. ఇక ఇప్పుడ రేవంత సర్కార్ కూడా అంతకు మించి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రకరకాల స్కూళ్ల పేరుతో ఊదరగొడుతోంది. స్కూళ్లనే అభివృద్ధి చేసి,పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేసి,హాస్టళ్లను తగ్గించాలన్న ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. కానీ అలా జరగలేదు. స్కూళ్లలోనే హాస్టల్ వసతులు కల్పించి, పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేస్తామన్న ఆలోచన బాగానే ఉన్నా అదీ కార్యరూపం దాల్చలేదు. కస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. కానీ ఏ హాస్టల్‌లో ఏ మేరకు సౌకర్యాలు ఉన్నాయో గుర్తించడం లేదు. అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం అనుభవించడం కోసం నానా కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు. చంద్రబాబు సమీక్షించని రంగం లేదు. అలాగే అడుగు ముందుకు పడిన దాఖలాలు కూడా లేవు. దీంతో హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేకుండా పోయారుజ ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఓ గిరిజన హాస్టల్‌లో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మంత్రులు వెళ్లి పరామర్శించారు. హాస్టళ్లను తనిఖీ చేశారు. కానీ మార్పు లేదు. పార్వతీపురం జిల్లా

కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు.విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకో బెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? అన్నదానికి సమాధానం లేదు.పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్ఒ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోక పోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా? మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం చ చంద్రబాబు ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజస మేనా? ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి. ప్రభుత్వాలు కూడా ఇంకా ఎంతోకాలం మభ్య పెట్టే పనులు మానుకోవాలి. స్కూళ్లను బలోపేతం చేసే యత్నాలు ముమ్మరం చేయాలి. నిధులు కేటాయించాలి. అప్పుడే భావితరం ఆరోగ్యవంతంగా చదువుకుని సమాజంలోకి అడుగపెట్టగలదు.

# అడుగడుగునా జనంతో మమేకం

## జగన్ కాన్వాయ్‌లో భారీగా జనం రాక -స్టీల్ ప్లాంట్ కార్మికులకు భరోసా





**అనకాపల్లి, అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి**

మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా పర్యటన నేపథ్యంలో జాతీయ రహదారిపై జనం గుమిగూడొద్దని పోలీసులు ఆంక్షలు విధించినా అందుకు విరుద్దంగా వైకాపా శ్రేణులు భారీగా చేరారు. అయితే, రోడ్డు మార్గంలో వెళ్తున్న జగన్‌ను కలిసేందుకు ప్రజలు, వైకాపా కార్యకర్తలు రోడ్లపైకి చేరుకున్నారు. పోలీసులు విధించిన ఆంక్షలను జగన్ లెక్కచేయకుండా మార్గమధ్యంలో అక్కడక్కడా ఆగుతూ ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల అంబులెన్సులు సైతం వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. విశాఖపట్నంలో జగన్ రోడ్ షో జనసందోహం మద్ద కొనసాగింది. తాడేపల్లిలోని తన నివాసం నుంచి విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఆయన విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి నర్సీపట్నం రోడ్డు మార్గాన బయల్దేరారు.. పోలీసులు షరతుల మధ్య జగన్ టూర్ పై ఉత్కంఠ కొనసాగగా, పోలీసులు నిర్దేశించిన పెందుర్తి., అనకాపల్లి మీదుగా మెడికల్ కాలేజ్ దగ్గరకు చేరుకున్నారు. కాకాని నగర్ దగ్గర వైఎస్ జగన్‌ను వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ కార్మికులు కలిశారు.. ఈ సందర్భంగా తమ సమస్యలపై జగన్‌కు వినతి పత్రం అందజేశారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు.. 10 నిముషాలకు పైగా కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడారు. ఆ తర్వాత రోడ్ షోలో జగన్ ను కలిశారు న్యాయవాదులు.. తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.. అండగా ఉంటానని లాయర్లకు హామీ ఇచ్చారు.. మరోవైపు, వైఎస్ జగన్‌ను కలిసేందుకు బల్క్ డ్రగ్ పార్క్ బాధితులు.. నక్కపల్లి మండలానికి చెందిన 16 గ్రామాల మత్స్యకారులు రాగా.. జి.భీమవరం వద్ద పోలీసులు అడ్డుకున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు.. జగన్‌ను కలిసేందుకు అనుమతి లేదని పోలీసుల అంటుండగా.. కలిసి తీరుతామని పట్టుబట్టారు మత్స్యకారులు. అయితే, వైఎస్ జగన్ రోడ్డు షోకు పెద్ద ఎత్తున తరలివచ్చారు వైసీపీ శ్రేణులు.. ఓవైపు పోలీసులు ఆంక్షలు ఉన్నా.. వాటిని లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో వచ్చి జగన్‌కు స్వాగతం పలికారు.. ఇక, వారికి అభివాదం చేస్తూరోడ్‌లో ముందుకు సాగారు.

# సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు
## రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్

**న్యూఢిల్లీఅక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి**



సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# శ్రీలంక నేవీ అదుపులో 30మంది తమిళ జాలర్లు
## తమ జలాల్లోకి ప్రవేశించడంతో అదుపులోకి తీసుకున్న నేవీ

**కొలంబో అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి** అంతర్జాతీయ జల్లాల్లో వేటాడారనే అరోపణలతో శ్రీలంక నేవీ 30 మంది తమిళనాడు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. నాలుగు ట్రాలర్లను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. తర్వాత వారిని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తమిళనాడు మత్స్యశాఖ సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం రామేశ్వరం జెట్టీ నుండి 339 పడవలకు టోకెన్లు జారీ అయ్యాయి. తంగచిమడం, రామేశ్వరం మరియు ఇతర ప్రాంతాల నుడి మత్స్యకారులు సముద్రంలోకి ప్రవేశించారు. రాత్రి 8.00 గంటల ప్రాంతంలో, పాక్ సరిహద్దు వెంబడి నిఘా విధుల్లో ఉన్న శ్రీలంక నేవీ సిబ్బంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుని, వారి పడవలను, వారు పట్టిన చేపలను స్వాధీనం చేసుకున్నారు. వారందరినీ శ్రీలంక నావల్ పోర్ట్‌కు తీసుకువెళ్లి, తర్వాత అరెస్ట్ చేశారు. ఈ అరెస్టులను మత్స్యకారుల నేత జేసు రాజా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్రీలంక ప్రభుత్వంతో మాట్లాడి వారి విడుదలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల మనుగడ, జీవనోపాధికి సంబంధించిన ప్రశ్న అని, మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించడం సరికాదని కేంద్రాన్ని నిలదీశారు. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఓడలతో సహా వారిని వెనక్కి తీసుకురావాలని మరో మత్స్యకార నేత అన్నారు.

# జీఎస్టీ తగ్గింపు ఫలాలు సామాన్యులకు చేరాలి

**అందుకే అవగాహనా కార్యక్రమాలు**

**జగన్ చీప్ పాలిట్రిక్స్ మానుకుంటే మంచిది**

**ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్**

**అనంతపురం, అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి**

జీఎస్టీ తగ్గింపు ఫలాలు సామాన్యులకు చేరాలని జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం నాడు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే అన్ని రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించామని తెలిపారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి రూ.18 వేలు నుంచి 20 వేలు ఆదా అవుతోందన్నారు. రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా మాట్లాడారని మంత్రి తెలిపారు. ఇటీవల జరిగిన సమావేశంలో చంద్రబాబు ఈ అంశంపై కేంద్రమంత్రి అమిత్ షా తో మాట్లాడారని.. పేదలకు మంచి చేస్తున్న ఆర్డీటీ గురించి త్వరలో మంచి వార్త




వింటారని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి చీప్ రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. మెరుగైన సేవలు కోసమే పీపీపీ మోడల్ అని స్పష్టం చేవారు. ప్రపంచం ఓ వైపు పోతుంటే జగన్.. ఏపీని వెనక్కి లాగాలని చూస్తున్నారని విమర్శించారు. ఊరందరిదీ ఓ దారి అయితే ఉలిపిరికట్టది ఓ దారి అన్న చందంగా జగన్ తీరు ఉందంటూ మంత్రి ఎద్దేవా చేశారు.

అంతుకు ముందు.. సూపర్ జీఎస్టీ సేవింగ్స్‌లో భాగంగా మెడికల్ షాపుల్లో ధరలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. మెడికల్ షాపుల్లో గతం కంటే తగ్గిన ధరలను మంత్రి కేశవ్ చూపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీలను ఎక్కడ ప్రైవేటీకరణ చేయడం లేదన్నారు. పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయడం కోసం మరింత మెరుగైన సేవలు అందించడానికి ఈ ప్రయత్నమన్నారు. చీప్ పాలిటిక్స్ చేయడం జగన్ మార్చుకోవాలని.. పీపీపీ మోడల్ అనేది సరైన నిర్ణయమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు జిల్లా పర్యటన అనేది సూపర్ జీఎస్టీ సేవింగ్స్‌లో భాగమని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# 20న తిరుమలలో దీపావళి ఆస్థానం
## ఆర్జిత సేవలను రద్దు చేసిన టిటిడి



**తిరుమల, అక్టోబర్ 9 ఆంధ్ర ప్రగతి ::** తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నాపై దాడి నాటకం కాదు..
## నిజంగానే జరిగింది: సైఫ్ అలీఖాన్



బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ అలీఖాన్, తనపై ఈ ఏడాది జనవరిలో జరిగిన దాడి ఘటనపై తాజాగా స్పందించారు. ఆ దాడిని కొందరు ఒక నాటకంగా ప్రచారం చేయడం తనను తీవ్రంగా బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిసార్లు వాస్తవాలను కూడా జనం నమ్మరని, మనం అలాంటి సమాజంలో జీవిస్తున్నామని అన్నారు.

ఇటీవల ఓ టాక్ షోలో పాల్గొన్న సైఫ్ ఈ విషయంపై మాట్లాడుతూ, "ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినప్పుడు నేను నడుచుకుంటూ బయటకు వచ్చాను. అంబులెన్స్ లేదా వీల్‌చైర్‌లో కనిపిస్తే నాకేదో తీవ్రమైన గాయాలయ్యాయని అభిమానులు కంగారుపడతారని భావించాను. నేను బాగానే ఉన్నానని వారికి భరోసా ఇవ్వడానికే అలా చేశాను. కానీ, కొందరు దీన్ని తప్పుగా అర్థం చేసుకున్నారు. అసలు దాడే జరగలేదని, ఇదంతా కేవలం ఒక నాటకమని ప్రచారం చేశారు. కానీ నా గాయాలు, నా పరిస్థితి పూర్తిగా నిజం" అని వివరించారు. ఈ ఏడాది జనవరి 16న సైఫ్‌పై ఓ దుండగుడు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ముంబయి పోలీసులు... బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. కేవలం రూ.30 వేల కోసమే అతను ఈ దాడికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వారం రోజుల చికిత్స అనంతరం సైఫ్ కోలుకున్నారు. ఈ ఘటన తన జీవితంలో ఒక తీవ్రమైన అనుభవమని, మీడియా, అభిమానుల స్పందన కూడా తనకు ఒక పాఠం నేర్పిందని సైఫ్ పేర్కొన్నారు.

# త్రివిక్రమ్-వెంకీ కాంబో
## హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్





నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.

# అనుకోకుండానే వచ్చా..
# ఇక్కడే నిలిచా



### : నయనతార

లేడీ సూపర్‌స్టార్ నయనతార సినీ రంగ ప్రవేశం చేసి 22 సంవత్సరాలు పూర్తయింది. ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె సోషల్ మీడియాలో పంచుకున్న ఒక భావోద్వేగభరితమైన పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.


తొలిసారి కెమెరా ముందుకు వచ్చి 22 ఏళ్లు గడిచిందని నయనతార తన పోస్టులో పేర్కొన్నారు. "అనుకోకుండానే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. సినిమాలే నా ప్రపంచం అవుతాయని అస్సలు ఊహించలేదు. కానీ ఇక్కడి ప్రతి షాట్, ప్రతి ఫ్రేమ్ నన్ను నిలబెట్టాయి, ధైర్యాన్ని ఇచ్చాయి. నన్ను నేనేంటో తెలుసుకునేలా చేశాయి" అని ఆమె రాసుకొచ్చారు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తెలుగులో 'చంద్రముఖి' సినిమాతో పరిచయమైన నయనతార, అతి తక్కువ కాలంలోనే అగ్ర కథానాయికగా ఎదిగారు. బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. గతేడాది షారుక్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోనూ భారీ విజయాన్ని అందుకుని తన మార్కెట్‌ను పాన్ ఇండియా స్థాయికి విస్తరించుకున్నారు. ప్రస్తుతం నయనతార మెగాస్టార్ చిరంజీవి సరసన ఒక సినిమాలో నటిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ ఫ్యామిలీ, కామెడీ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతికి విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'మీసాల పిల్లా' పాట సోషల్ మీడియాలో, రీల్స్‌లో ట్రెండింగ్‌లో ఉండటం విశేషం.

# మహేశ్-రాజమౌళి
# సినిమా టైటిల్...'వారణాసి'?
## 'అవతార్' డైరెక్టర్ చేతుల మీదుగా రివీల్!



సూపర్ స్టార్ మహేశ్ బాబు, స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న పాన్-వరల్డ్ సినిమా గురించి ఒక సెన్సేషనల్ అప్డేట్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు అత్యంత రహస్యంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా టైటిల్ ను హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ చేతుల మీదుగా ఆవిష్కరించేందుకు రాజమౌళి భారీ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే... ప్రముఖ హాలీవుడ్ సినిమా 'అవతార్: ద ఫైర్ అండ్ యాష్' ప్రమోషన్స్ కోసం జేమ్స్ కామెరూన్ నవంబర్ నెలలో భారత్ కు రానున్నారు. ఇదే సరైన సమయమని భావించిన రాజమౌళి, ఆయనతో తన సినిమా టైటిల్ ను అధికారికంగా ప్రకటించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. 'ఆర్ఆర్ఆర్' సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న జక్కన్న, ఇప్పుడు తన తర్వాతి సినిమా అప్డేట్ ను కూడా అదే స్థాయిలో ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. మరోవైపు ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'వారణాసి' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న సినిమాకు భారతీయ నగరం పేరు పెట్టడం ఏంటని కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వారణాసి నగరానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. కథకు కీలకమైన అంశం కావడంతోనే రాజమౌళి ఈ పేరును ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ గ్లోబ్-ట్రాటింగ్ అడ్వెంచర్ సినిమాలో బాలీవుడ్ నుంచి హాలీవుడ్ కు వెళ్లిన స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్ ట్రైలర్..




కోలీవుడ్ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ నుంచి వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ సినిమా డ్యూడ్. కీర్తీశ్వరన్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రేమలు హీరోయిన్ మమితా బైజు నటించింది. లవ్ టుడే, డ్రాగన్ సినిమాలతో యూత్ ఆడియన్స్ కు బాగా దగ్గరైన ప్రదీప్ రంగనాథన్ తో ప్రేమలుతో యువత మనసులు గెలిచిన మమితా జత కట్టడం ఈ ప్రాజెక్ట్ పై ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ డ్యూడ్ సినిమా ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ చేశారు. ప్రదీప్ రంగనాథ్, మమితా బైజు జతగా.. ఈ ట్రైలర్ చూస్తే ప్రదీప్ రంగనాథ్ మరో ఇంట్రెస్టింగ్ లవ్ స్టోరీతో వస్తున్నాడని అనిపిస్తుంది. లెఫ్ట్ హ్యాండ్ తో పనిచేసే అతను.. సిగరెట్ తాగడం మానేయాలని తన ప్రేయసి చెప్పడంతో చాక్లెట్ తింటూ అలానే మానేస్తాడు. ఐతే ప్రేయసిని దక్కించుకునే క్రమంలో అతను ఏం చేశాడు అన్నది సినిమా కథ. ఇందులో ప్రేమలు మమితా బైజు తనతో జత కట్టగా సినిమాలో డీజే టిల్లు హీరోయిన్ నేహా శెట్టి కూడా మరో హీరోయిన్ గా నటించినట్టు ఉంది. ట్రైలర్ యూత్ కి కావాల్సినంత స్టఫ్ ఉంది. ఎలాగు ప్రదీప్ చేసిన లవ్ టుడే, డ్రాగన్ సినిమాలు ఆడియన్స్ కు సూపర్ గా కనెక్ట్ అయ్యాయి కాబట్టి ఈ సినిమా కూడా అదే టార్గెట్ తో వస్తుందని చెప్పొచ్చు. ట్రైలర్ అంతా కూడా ప్రదీప్ రంగనాథన్ ఎనర్జీతో అదరగొట్టాడు. లవ్, ఎమోషనల్, సెంటిమెంట్, యాక్షన్ ఇలా అన్ని సమపాళ్లలో సినిమాలో ఉన్నట్టు కనిపిస్తున్నాయి. ఈ సినిమాను ప్రదీప్ తో చేయాలని గట్టిగా ఫిక్స్ అయిన కీర్తీశ్వరన్ అతను ఒప్పుకునే వరకు ట్రై చేశాడు. డ్యూడ్ ట్రైలర్ ఇంప్రెస్.. ఫైనల్ గా డ్యూడ్ ట్రైలర్ ఇంప్రెస్ చేసింది. అక్టోబర్ 17న రిలీజ్ అవుతున్న ఈ సినిమా యూత్ ఆడియన్స్ కి ఒక మంచి జోష్ ఇస్తుందని చెప్పొచ్చు. ప్రేమలు సినిమాతో సౌత్ ఆడియన్స్ కి బాగా దగ్గరైన మమితా ఈ డ్యూడ్ తో కూడా అదరగొట్టే ఛాన్స్ ఉన్నట్టే ఉంది. ఐతే సినిమాలో ఆమె రోల్ ని పెద్దగా చూపించలేదు. ప్రదీప్, మమితా ఇద్దరు తమ న్యాచురల్ యాక్టింగ్ తో ఆడియన్స్ ని ఆకట్టుకుంటారనిపిస్తుంది. ట్రైలర్ చూస్తే ప్రదీప్ మరో యూత్ ఫుల్ కంటెంట్ తో వస్తున్నాడని అనిపిస్తుంది. ఈ సినిమాకు సాయి అభ్యంకర్ మ్యూజిక్ కూడా సూపర్ క్రేజ్ తీసుకు రానుంది. ఇప్పటికే సినిమా నుంచి రిలీజైన సాంగ్స్ ఆడియన్స్ కు బాగా నచ్చేశాయి.




# ప్రేమంటే నుంచి
# దోచావే పాట విడుదల

ప్రియదర్శి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ప్రేమంటే'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్నారు. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'దోచావే నన్నే నువ్విలా..' అనే పాటను విడుదల చేశారు. ఈమెలోడీ పాటకు శ్రీమణి లిరిక్స్ అందించారు.